
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 16 | మే | 2026 ◆ పేజీలు : 3



# మే 16 జాతీయ డెంగ్యూ దినోత్సవం

- డెంగ్యూ నివారణే ఉత్తమ రక్షణ,డెంగ్యూ వ్యాధి పై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- డాక్టర్ డి రామారావు జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి



ప్రతి సంవత్సరం మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం ను దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి రామారావు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, దాని నివారణ చర్యలను విస్తృతంగా తెలియజేయడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొంటూ,డెంగ్యూ వ్యాధి ఏడీస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది అని,ఈ దోమలు ముఖ్యంగా శుభ్రమైన నిల్వ నీటిలో పెరుగుతాయి అని,పగటి సమయంలో

మిగతా 2 లో...



# రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- తప్పుడు వార్తలతో రైతుల్లో ఆందోళన సృష్టించవద్దు
- రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు
- ప్రభుత్వం పూర్తి స్థాయిలో పంటను కొనుగోలు చేస్తుంది

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. వివిధ దినపత్రికల్లో మే 15న శుక్రవారం రోజున మొక్కజొన్న కొనుగోలు, లిఫ్టింగ్‌లో జాప్యం జరుగుతోందంటూ ప్రచురితమైన వార్తలు అసంపూర్ణ సమాచారం ఆధారంగా ప్రచురించబడినవని జిల్లా కలెక్టర్ రిజాయిండర్ జారీ చేశారు.జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లా యంత్రాంగం, టీజీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో సజావుగా కొనసాగుతోందని తెలిపారు. యాసంగి సీజన్ 2025–26లో భారీ స్థాయిలో దిగుబడులు రావడంతో కొన్ని కొనుగోలు కేంద్రాల వద్ద లోడెడ్ వాహనాల కదలికలో తాత్కాలిక ఒత్తిడి ఏర్పడిందన్నారు. అధిక స్టాక్

మిగతా 2 లో...

# సత్తుపల్లి గ్రీన్, క్లీన్ సిటీ గా ఉండాలి.. మంత్రి తుమ్మల



**సత్తుపల్లి మే15(ప్రజా జ్యోతి )** సత్తుపల్లి పట్టణం క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా ఉండాలని మునిసిపల్ చైర్పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలతలకు తెలియజేశారు. శుక్రవారం పట్టణంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు స్వగృహానికి,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన రాజకీయ ఘట్టం 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, నాయకులు మున్సిపల్ పాలకవర్గం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణం రాష్ట్రానికి ఈ నియోజకవర్గ ఆదర్శమని, పట్టణం ఎల్లప్పుడు పరిశుభ్రంగా,నీట్ గా ఉండాలని వారికి తెలియజేశారు. డివైడర్ లో మొక్కలు నీటుగా ఉండాలని,రోడ్లు వెడల్పు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని,వెడల్పు కార్యక్రమంలో కొంత నష్టము జరిగినా, ఆ రోడ్లో నివాసం ఉంటున్న ఇళ్ల స్థలాలకు డిమాండ్ పెరుగుతుందని, రోడ్లు వెడల్పుగా ఉంటే రవాణా మార్గం మెరుగు పడుతుందని,ఈ విషయంపై దృష్టి సారించాలని తుమ్మల వారికి తెలిపారు. రాజకీయాల్లో అవకాశం అరుదుగా వస్తుందని, వచ్చిన అవకాశాన్ని పట్టణాభివృద్ధి పథంలో తీసుకెళ్తే, పది కాలాలు పాటు ప్రజలు అభివృద్ధి గురించి చెప్పుకుంటారని, మున్సిపాలిటీలో పారదర్శకమైన పాలన అందించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కొత్తూరు ఉపసర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,గోపాల్ రావు,టోపీ శ్రీను,వినుకొండ కృష్ణ,కొప్పుల నరేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు,తుమ్మల అభిమానులు ఉన్నారు.

# దశాబ్దాల కలల్ని సాకారం చేస్తున్న సర్పంచ్ హీరాలాల్



**కారేపల్లి, మే 15, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామపంచాయితీ పరిధి లో 5 వార్డ్ పరిధి లో ప్రజల దాహార్తి తీర్చడానికి గాను, ఈ మధ్య కాలం లో బోర్ వేపించడం జరిగింది, దాని తో నీళ్ల సరఫరా జరుగుతున్న, మిషన్ భగీరథ నీళ్ల ఇబ్బంది ఏర్పడితే ప్రజలకు ఇబ్బంది లేకుండా బోర్ నీళ్ల ను ప్రజలకు అందించడా నికి సర్పంచ్ బానోతు హీరోలాల్ శుక్రవారం బోర్ నుండి పైప్ కనెక్షన్ ద్వారా నీళ్ల ను ట్యాంక్ ఎక్కించి పరిశీలించారు, ఈ పనులను చుసిన ప్రజలు పాలకవర్గ పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి పి అనిల్ కుమార్, వార్డ్ సభ్యులు గాంధీ, పంచాయితీ సిబ్బంది నంద, హేంచంద్, రమేష్, రాధ, నాయకులు జర్పలా సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియాను సందర్శించిన అధికారులు



**సత్తుపల్లి మే15(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి ఏరియాలోని జే వి ఆర్ ఓసీ జేవిఆర్ సి హెచ్ పి ని బి.వెంకన్న ఐఆర్టిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ( కోల్ మూమెంట్) తో పాటుగా ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సందర్శించారు.జేవిఆర్ఓసిలోని బొగ్గు క్వాలిటీ మరియు రవాణాపై ఆరా తీశారు. తర్వాత జేవిఆర్ సిహెచ్ పి లోని సిగ్నలింగ్ అండ్ టెలికమ్యూనికేషన్ సిస్టం కూడా ఏరియా అధికారులతో పాటు కలిసిపరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, జిఎం క్వాలిటీ వెంకటరమణ ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కిష్టారం ఓసి ఎ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ, డిజియం (ఈ అండ్ యం ) కె సోమశేఖర రావు ,జెవిఆర్ ఓసి మేనేజర్ బి.రాజేశ్వరరావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మే 16 జాతీయ డెంగ్యూ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి...)

ఎక్కువగా కుడుతాయి అని,జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు, కళ్ల వెనుక నొప్పి, వాంతులు, చర్మంపై ఎర్రటి మచ్చలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని పేర్కొంటూ ,డెంగ్యూ నివారణలో ప్రతి వ్యక్తి బాధ్యత ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా క్రింది జాగ్రత్తలు పాటించాలిని,ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలిని,కూలర్లు,డ్రమ్స్,బకెట్లుఫ్లవర్ పాట్స్, కొబ్బరి చిప్పలు, టైర్లు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా వారానికి ఒకసారి, రెండు సార్లు ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, పరిసరాలు పరిశుభ్రత ఉంచుకోవాలని,నీటి ట్యాంకులు ను ఎప్పటికప్పుడు మూతపెట్టాలి అని,పూర్తి చేతుల దుస్తులు ధరించాలి అని,దోమల నివారణ కోసం దోమ థెరలు ,దోమల నివారణ మందులు, దోమల కాయిల్స్ ఉపయోగించాలి అని,జ్వరం వచ్చినప్పుడు స్వీయ వైద్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలిని,ఆస్పిరిన్ వంటి టాబ్లెట్లు మందులు వైద్యుల సలహా లేకుండా వాడరాదు అని, పిల్లలు,వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని,ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామాలు, పట్టణాల్లో లార్వా నిరోధక కార్యకలాపాలు,పొగమంచు కార్యక్రమాలు, ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా ఆరోగ్య శాఖ సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు.మన ఇంటి పరిశుభ్రత – మన ఆరోగ్య భద్రత" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ డెంగ్యూ నివారణలో భాగస్వాములు కావాలని కోరడం జరిగింది. జిల్లా మొత్తంలో డెంగ్యూ శాంపిల్స్ 2152,పరీక్షించగా,మూడు పాజిటివ్ కేసులను గుర్తించడం జరిగింది.

# రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు

(మొదటి పేజీ తరువాయి...)

నిల్వలు, పరిమిత అన్‌లోడింగ్ స్థలాల కారణంగా కొంత ఆలస్యం చోటుచేసుకున్నప్పటికీ, సమస్య పరిష్కారానికి యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో చర్యలు తీసుకుంటోందన్నారు.జిల్లాలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరిగిందని, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో కొనుగోళ్లు జరగలేదని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అదనపు రవాణా వాహనాలు ఏర్పాటు చేయడం, ప్రత్యామ్నాయ గోదాములు, నిల్వ కేంద్రాలు సిద్ధం చేయడం జరుగుతోందన్నారు.కొనుగోలు కేంద్రాల పనితీరును జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు.జిల్లాలో మొక్కజొన్న, వరి పంట పండించిన రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను ఏర్పాటు చేశామని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యం, మొక్కజొన్న పంటకు ఎవరైనా కోతలు విధించిన లేక ఏ ఇతర సమస్య ఉన్న వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులు అసత్య, అసంపూర్ణ వార్తలను నమ్మవద్దని, ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని ఆ రిజాయిండర్ లో స్పష్టం చేశారు.

# ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం...

- వ్యకాస జిల్లా నాయకులు వడ్లమూడి



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** వామపక్షాల కృషితో ప్రవేశపెట్టిన మహాత్మ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా నాయకులు వడ్లపూడి నాగేశ్వరరావు అన్నారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మే 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల దగ్గర ధర్నాలు చేసి పంచాయతీ కార్యదర్శులకు మెమొరండం ఇవ్వాలన్న సూచన మేరకు శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం లోని ఎంవీ.పాలెం,కామంచికల్,కాచిరాజు గూడెం,తల్లంపాడు,పొన్నెకల్ గ్రామ పంచాయతీల దగ్గర ధర్నా చేసి పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వడ్లమూడి నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకాన్నిలేకుండా చేసేందుకు మోడీ ఎన్నో కుట్రలు చేసి విఫలమై చివరకు జీరాంజీ పేరుతో పథకం పేరు మార్చడం జరిగిందని విమర్శించారు. కార్మికులను ఇబ్బంది పెడితే తగు రీతిలో మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. దేశవ్యాప్తంగా సంఘాకు అతీతంగా కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, మండల నాయకులు చావా నాగేశ్వరరావు,పొన్నం వెంకట రమణ,జక్కంపూడి నాగేశ్వరరావు,చెరుకూరి రామకృష్ణ,హనుమంతు శేషగిరి,కోటి శ్రీనివాసరావు, యామిని ఉపేందర్,వట్టికోట నరేష్, వరగాని మోహన్ రావు,ఏపూరి వర కుమార్, నంద్ర సురేష్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి శీలం సుదర్శన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మునిగంటి భార్గవ్,వ్యకాస నాయకులు రెంటాల చిన్న నాగేశ్వరరావు, లక్ష్మయ్య, బొడ్డు కోటయ్య,పాపిట్ల చిన్నబ్బాయి,చొప్పరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి పథకాన్ని పునరుద్ధరించాలి

- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



**బోనకల్, మే 15 (ప్రజా జ్యోతి):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పునరుద్ధరించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం ఏఐకెఎస్, బికేఎంయు ఆధ్వర్యంలో కలకోట గ్రామపంచాయతీ కార్యదర్శి టి రాము సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పునరుద్ధరించి కొనసాగించాలని విజిపి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్సు ప్రకటించాలని, కేంద్ర ప్రభుత్వం సమగ్ర వ్యవసాయ కార్మికులకుకనీసం వేతన చట్టం అమలు చేయాలని, పని ప్రాంతంలో రోజుకు రెండుసార్లు ఫోటో తీసి పద్ధతిని తక్షణమే రద్దు చేయాలని, పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు పని వేళలో కల్పించాలని,సంవత్సరానికి 200రోజులు పని దినాన్ని కల్పించాలని, ప్రతి రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాతంగి శ్రీనివాసరావు, తోటపల్లి ఏసు, యంగల పెద్ద రమేష్, అబ్బూరి బాబు, అబ్బూరి ప్రసాదరావు, అబ్బూరి ఆనందరావు, తోటపల్లి దావీదు, యంగల వెంకయ్య, యంగల సీతమ్మ ఎస్ కే జానీ యంగల సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పాత చట్టాన్ని మార్చాలి

- కొత్త చట్టాన్ని అమలు చేయాలి
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బంధం వెంకటరాజ్యం
- గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు నిరసన తెలిపిన వ్యవసాయ సంఘం కార్మికులు




**బోనకల్, మే 15(ప్రజా జ్యోతి):** ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం మండల పరిధిలోని ముష్టికుంట గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు వ్యవసాయ కార్మికులు నిరసన తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బంధం వెంకట రాజ్యం ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరావుకి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరాజ్యం మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని, పాత చట్టాన్ని మార్చి కొత్త చట్టం అమలు చేయాలని చూస్తుందని ఆ కొత్త చట్టం వలన కార్మికులు చాలా నష్టపోతారని ఆ చట్టాన్ని వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని లేనిచో కార్మిక ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈనెల 20 తారీకు ఖమ్మం కలెక్టర్ ఆఫీసు ముందు జరిగే ధర్నాకి వ్యవసాయ కార్మికులందరూ తరలి రావాలని కోరేరు. ఈ నిరసన కార్యక్రమంలో ముష్టికుంట గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు
- ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరికి వినతి పత్రం అందజేసిన నాయకులు

**బోనకల్, మే 15 (ప్రజా జ్యోతి):** జాతీయ ఉపాధి హామీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని శుక్రవారం బోనకల్ గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు జరిగిన నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక




సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కూలీల పొట్ట కొట్టే వి బి జి రాంజీ బిల్లుని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ బిల్లును వెంటనే రద్దుచేసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరణ చేయాలి అని, పని దినాలను సంవత్సరానికి ₹200 రోజులు పెంచాలని, కూలీలకు 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 20వ తారీకు జరిగే కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని కూలీలను కోరారు. అనంతరం ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరీ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు తెల్లాకుల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు ఉప్పర శ్రీను, బోనకల్ గ్రామ కమిటీ కార్మికులు గద్దె రామారావు, మారుతి కృష్ణయ్య, గద్దె స్వాతి, రైతు సంఘం నాయకులు బిల్లా విశ్వనాథం, గడ్డికొప్పుల పుల్లయ్య, వ్యవసాయ కార్మికులు గుద్దేట గోపి, తిరుపతమ్మ, గంగుల నాగేశ్వరరావు, గద్దె పద్మ, గద్దె ఎలమంద, మోదుగు వెంకటేశ్వర్లు, నార పోగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో ఘనంగా టిడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపకులు మామిడి సోమయ్య, దంపతుల 39 వ వివాహ వార్షికోత్సవ వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక, అధ్యక్షులు మామిడి సోమయ్య, దంపతుల 39 వ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఖమ్మం జిల్లా కేంద్రం లో ఫెడరేషన్ యూనియన్ సభ్యులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,సభ్యులకు మిఠాయిలు పంచి వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు నానబాల రామ కృష్ణ, అర్వపల్లి నగేష్ మాట్లాడుతూ, మొదటగా టిడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపకులు మామిడి సోమయ్య దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మామిడి సోమయ్య టిడబ్ల్యూజెఎఫ్ హెచ్-2843 యూనియన్ ని 2010 లో స్థాపించారు. ఆ నాటి నుండి యూనియన్ తో పాటు కుటుంబాన్ని కూడా సమతుల్యం చేస్తూ వారి పిల్లల ఉన్నత చదువులకు వెన్నంట ఉంటూ యూనియన్, కుటుంబం తన రెండు కళ్ళుగా భావించి ముందుకు నడిపిస్తున్నారు.ఖమ్మం జిల్లాతో పాటు గా తెలంగాణ రాష్ట్రం 33 జిల్లాల్లో కూడా యూనియన్ లో ఎటువంటి అవకతవకలు లేకుండా,నిష్పక్షపాతంగా,నిస్వార్ధగా ఎలాంటి పొరపాట్లు లేకుండా,యూనియన్ సభ్యులను తమ కుటుంబ సభ్యులుగా చూస్తూ ఎవరికి ఆపద వచ్చిన తన పదవి హోదా తగ్గట్టుగా ముందు నిలబడి సహాయం చేస్తూ యూనియన్ ముందుకు నడిపిస్తున్న సోమయ్య, దంపతులు ఇలాంటి పెళ్లి రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలిపారు.ఖమ్మం జిల్లా కమిటీ నుండి మరొకసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజెఎఫ్ హెచ్ 2843 , జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్ రెడ్డి, జిల్లా వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, టీబీజేఎ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, సహాయ కార్యదర్శి చిన్నం శెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, కొండల్, పులి పాటి పాపారావు,రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.







# ప్రజా దర్బార్ లో వచ్చిన్న దరఖాస్తులను వేగంగా పరిశీలిస్తున్న అధికారులు





**నేలకొండపల్లి మే15 ప్రజాజ్యోతి ప్రతినిధి :**మండలంలోని మంగపురం తండా గ్రామానికి చెందిన భూ నిర్వాహలు రాయిగూడెంలోని ప్రజా దర్బర్ లో దరఖాస్తు చేసుకున్న వాటిపై రెవిన్యూ అధికారులు రైతులు సాగు చేసుకొనే భూమి దగ్గరకు వచ్చి వారి పూర్తి వివరాలు వ్రాసుకొని వారి దగ్గర భూమికి చెందిన పత్రలు అన్ని పరిశీలించడం జరిగింది.ఎంతో కాలంగా సాగు చేసుకొనే రైతులకు అన్ని విధాలుగా న్యాయం జరిగేలా చూస్తామని అలాగే మంత్రి గారు చెప్పిన విధంగా ప్రజా దర్బరులోని వచ్చిన ప్రతి దరఖాస్తు పూర్తి స్థాయిలో విచారణ చేసి వారి ప్రతి సమస్యకు న్యాయం జరిగేలా చేస్తామని అధికారులు తెలియజేసారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు ఆర్ఐ మధుసుధన్ రావు , జిపిఓలు నాగలక్ష్మి, జానీ, వెంకటేశ్వర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్ లను వినియోగించుకోండి

- జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి



**కారేపల్లి, మే 15, ప్రజాజ్యోతి:**ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక –99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, మే నెల 11వ తేదీ నుండి 17 వరకు ప్రత్యేకంగా జరుగుతున్న విద్యా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం గ్రంథాలయం దినోత్సవాలను సింగరేణి మండల పరిధిలోని అన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్న మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ జిల్లా జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 96 మంది చిన్నారులు ఆటపాటల ద్వారా ఆహ్లాధకమైన వాతావరణంలో గడుపుతున్న విధి విధానాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులు ఒక క్రమశిక్షణతో గ్రంథాలయంలో కూర్చొని వివిధ కథలు, బొమ్మల కథల పుస్తకాలను ఆసక్తిగా చదవటాన్ని ఆయన గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపుస్తకం హస్త భూషణం అని, చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకము కొనుక్కో పెద్దల మాటను ఉదాహరణగా చెబుతూ గ్రంథాలయాలు హార్ట్ ఆఫ్ నాలెడ్జిగా ఉండి మనం ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో తోడ్పడుతాయని సూచించారు. క్రీడలు, లిటరరీ కృత్యాలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంచుతాయని తద్వారా బాల బాలికలు తమ వ్యక్తిత్వ వికాసాభివృద్ధిలో ఇవి చాలా కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జయరాజు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేవాలయ షాపుల, టెంటు సామాను సప్లై, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు బహిరంగ వేలం

- పర్సా పట్టాభి రామారావు. కె వేణుగోపాలచార్యులు.



**కారేపల్లి, మే 07, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి పంచాయతీ పరిధిలో గల కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో గల దుకాణాల సముదాయానికి, టెంటు సామాను సప్లై చేసుకొనుటకు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు సంబంధించి మే 19 తేదీ మంగళవారం నాడు ఆలయ ప్రాంగణంలో సంవత్సరం పాటు 1,2,6,7 షాపుల నిర్వహణకై బహిరంగ వేలం నిర్వహించబడుతుందని దేవాదాయ శాఖ ఈవో కె.వేణుగోపాలచార్యులు, ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్ష పట్టాభి రామారావు లు అన్నారు. కోట మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో శుక్రవారం వారు మాట్లాడుతూ టెంటు సామాన్లు సప్లై చేసుకొనుటకు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు 01-06-2026తేదీ నుంచి31-05-2027వరకు ఒక సంవత్సరం పాటు లీజునకు,షాపుల లీజు 01-05-2026తేదీ 30-04-2027 వరకు ఒక సంవత్సరం వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఈనెల 19 తారీకు మంగళవారం మధ్యాహ్నం 2-00 లకు బహిరంగ వేలంపాట దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించబడును. ఆసక్తిగలవారు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు.ఈ బహిరంగ వేలం దేవాదాయ ధర్మదాయ శాఖ చట్టం 30/87 ప్రకారం కమిషనర్, దేవాదాయ శాఖ, హైద్రాబాద్ ఆమోదపు ఉత్తర్వులు లోబడి నిర్వహిస్తారన్నారు.ఈ వేలంపాటలో పాల్గొనువారు ముందుగా డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. షాపు నెం.1,2,6,7 షాపులను నెల కిరాయికి బహిరంగ వేలంపాట ద్వారా ఇస్తారన్నారు. పై షాపులకు లైసెన్స్ కాలపరిమిది 12 నెలలు మాత్రమే. ఉంటుందని తెలిపారు.షాపు కిరాయి 12 నెలలకు అయ్యే మొత్తం సొమ్ములో డిపాజిట్ నగదు పోను మిగిలిన నగదు వేలంపాట ముగిసిన వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలయును. లేనియెడల పాట రద్దుపరిచి హెచ్చు పాటాదారుడు అప్పటివరకు కట్టిన పైకం దేవస్థానం నిధులకు జమకట్టి తిరిగి వేలంపాట నిర్వహిస్తామన్నారు. హెచ్చు పాట దారులు తమ సొంత ఖర్చులతో రూ॥100/- నాన్ జ్యూడిషియల్ స్టాంప్ పేపర్ పై లీజ్ డీడ్ అగ్రిమెంట్ వ్రాసి రిజిస్ట్రేషన్ చేయవలెను. ఇద్దరు సాక్షి సంతకములు విధిగా చేయవలెనని అన్నారు. పాట పాడదలుచుకున్నవారు దేవాదాయ శాఖ నియమనిబంధనలకు లోబడి పాడుకోవాలని, పాటలో పాల్గొనే వారు ఏదైనా ప్రభుత్వం వారు మంజూరు చేసిన గుర్తింపు ధ్రువీకరణ కార్డును వెంట తీసుకొని రావాలని వారు పేర్కొన్నారు.

# ఖమ్మం నగర ప్రజలకు శుభవార్త

- "యు వి ఇంటి రుచులు" లో కట్టె గానుగ నూనెలు, కెమికల్స్ లేని మసాలాలతో ఆరోగ్యకరమైన పచ్చళ్ళు!
- సహజ సిద్ధమైన వెజ్, నాన్-వెజ్ కూరలు, పచ్చళ్ళు లభించును
- ఆరోగ్యమే మహాభాగ్యమే ధ్యేయంగా సరికొత్త ఇంటి రుచులు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆధునిక కాలంలో రుచితో పాటు ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. హోట ల్స్, రెస్టారెంట్ల లో వాడే కల్తీ నూనెలు, రసాయన మసాలాల వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం నగర ప్రజలకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని, ఇంటి వంటను తలపించేలా స్వచ్ఛమైన,సాంప్రదాయ రుచులను అందించడానికి "యు వి ఇంటి రుచులు" సంస్థ మమతా కాలేజ్ రోడ్డులో ఘనంగా ప్రారంభమైంది.ఈ రోజుల్లో మార్కెట్లో దొరికే వంటకాల్లో రంగులు, రసాయనాలు ఎక్కువగా వాడుతున్నారు. కానీ, మా 'యు వి ఇంటి రుచులు' లో కస్టమర్ల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. కేవలం లాభాపేక్ష కోసం కాకుండా, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఆహారాన్ని అందించాలనే సంకల్పంతో దీన్ని ప్రారంభించాం" అని తెలిపారు.

**"యు వి ఇంటి రుచులు" ప్రత్యేకతలు ఇవే:**కట్టె గానుగ నూనెలతోనే వంటలు: గుండె ఆరోగ్యానికి, శరీర దృఢత్వానికి ఎంతో మేలు చేసే సాంప్రదాయ కట్టె గానుగ నూనెలను (వేరుశనగ, నువ్వులు, కుసుమ నూనెలు) మాత్రమే మా వంటకాల్లో ఉపయోగిస్తాము.రిఫైండ్ నూనెలను పూర్తిగా దూరం పెట్టాము. స్వచ్ఛమైన హోం-మేడ్ మసాలాలు: ఎటువంటి నిల్వ రసాయనాలు లేదా కృత్రిమ రంగులు కలపకుండా, ప్రకృతి సిద్ధమైన వంట దినుసులతో ఇంట్లోనే నూరిన మసాలాలను మాత్రమే వాడుతాము.నోరూరించే వెజ్, నాన్-వెజ్ పచ్చళ్ళు: నోటికి ఎంతో రుచిని ఇచ్చే సాంప్రదాయ శాకాహార, మాంసాహార (చికెన్,మటన్,రొయ్యలు మొదలైనవి) నిల్వ పచ్చళ్ళు ఎల్లప్పుడూ లభించును.

**ప్రజలకు యాజమాన్యం పిలుపు:**ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే ఖమ్మం ప్రజలు,ముఖ్యంగా ఇంటి భోజనం చేసే ప్రతి ఒక్కరు మా వంటలను రుచి చూసి ఆదరించాల్సిందిగా కోరుతున్నాము. మీరు మెచ్చే, మీ ఆరోగ్యానికి నచ్చే నిజమైన రుచులు యు.వి ఇంటి రుచులలో మాత్రమే లభిస్తాయని యాజమాన్యం ధీమా వ్యక్తం చేసింది.**సంప్రదించాల్సిన చిరునామా:**యు వి ఇంటి రుచులు మమతా కాలేజ్ రోడ్డు,అష్టలక్ష్మి దేవాలయం సమీపంలో, హెచ్ టవర్ నాలుగ అంతస్తు ఖమ్మం